




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur











# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 206 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 206 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు జగన్ నొక్కిన

# అన్ని బటన్లకు సమానం

- బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన
- పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం



పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ. 2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ. 33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వివరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ. 76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ. 76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు.

"పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



- కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం
- ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల
- దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

పెన్ పవర్ డెస్క్:రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో

వివరాలు 7లో..

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

### నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల




- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

వివరాలు 7లో..

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- రూ.1200 కోట్లతో సబర్మతి ఆశ్రమం అభివృద్ధి
- సబర్మతి ఆశ్రమం ఆధునీకీకరణను సవాల్ చేసిన తుషార్ గాంధీ
- గుజరాత్ హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- భావోద్వేగాలతో కాకుండా వాస్తవ దృష్టితో చూడాలని తుషార్ గాంధీకి సూచన




పెన్ పవర్ డెస్క్:సబర్మతి ఆశ్రమాన్ని ఆధునీకరించాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ ప్రాజెక్టుతో

వివరాలు 7లో..

### హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం...

## సీఎం ఆదేశాలతో విచారణ షురూ



- ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్న సన్‌రైజర్స్
- అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారంటూ ఆరోపణ
- ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో సీఎం రేవంత్ విచారణకు ఆదేశం
- ఉప్పల్ స్టేడియంలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అధికారులు

వివరాలు 7లో..

### ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు

## సుప్రీంకోర్టు నోటీసులు

- ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా ఉన్నప్పుడు సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ కేసు
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా సంజయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం
- సంజయ్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

వివరాలు 7లో..




### నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ...

## తీవ్ర ఉత్కంఠ!

- నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా జనసేనలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా పురందేశ్వరి, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు
- ఛైర్మన్ పదవి కోసం జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ




వివరాలు 7లో..

### గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో

## భారీ పేలుడు... 18 మంది మృతి

- బనస్కాంత జిల్లా దీసాలో ఘటన
- మృతుల్లో మహిళలు, పిల్లలు
- పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం



పెన్ పవర్ డెస్క్:గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం

వివరాలు 7లో..

## చంద్రబాబు, నితీశ్ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని రాజాసింగ్ విజ్ఞప్తి
- వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలన్న రాజాసింగ్
- ప్రధాని మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారన్న రాజాసింగ్

పెన్ పవర్ డెస్క్:వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టడానికి దమ్ము ఉండాలని ఆయన అన్నారు.దేవాలయాలు, రైతులు, పేద ప్రజల భూములను వక్ఫ్ బోర్డు నోటీసు పంపించి కబ్జా చేసిందని ఆరోపించారు.

వివరాలు 7లో..



## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు...

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- విచారణకు హాజరు కావాలంటూ డాక్టర్ పద్మావతికి సుప్రీంకోర్టు ఆదేశం
- హాజరు కాకపోతే మధ్యంతర రక్షణ తొలగిస్తామని హెచ్చరిక
- తదుపరి విచారణ ఈ నెల 15కి వాయిదా




పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కస్టోడి యల్ టార్చర్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదే శాలు జారీ చేసింది. తప్పుడు మెడికల్ రిపోర్ట్ ఇచ్చినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ పద్మావతి సీఐడీ విచారణకు హాజరుకా వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. 7, 8 తేదీల్లో ఉదయం 10 గంటలకు విచారణా ధికారి ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించకపోతే మధ్యంతర

వివరాలు 7లో..

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఈ నెల 15 వరకు రిమాండ్
- ఉత్తర్వులు వెలువరించిన గన్నవరం కోర్టు
- ఇప్పటికే మరో రెండు కేసుల్లో నిందితుడిగా ఉన్న వంశీ



పెన్ పవర్ డెస్క్:గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 7లో..

### అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు...

## డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారన్న సత్యకుమార్
- రోగులను మానవతా దృష్టితో చూడాలని హితవు
- రోగులను చిరునవ్వుతో పలకరించాలన్న వైద్య మంత్రి

పెన్ పవర్ డెస్క్:చిన్న జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్లినా డాక్టర్లు రకరకాల టెస్టులు రాస్తూ టెన్షన్ పెట్టేస్తుంటారు. ఇదే అంశంపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్

వివరాలు 7లో..



## పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...



- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసు
- ఇప్పటికే రెండు సార్లు నోటీసులు పంపిన పోలీసులు
- గురువారం నుంచి అందుబాటులో ఉంటానన్న కాకాణి

పెన్ పవర్ డెస్క్:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈరోజు కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టారు. విచారణకు హాజరు కావాలంటూ కాకాణికి ఇప్పటి వరకు

వివరాలు 7లో..

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

- పలు పాఠశాలల్లో ప్రాంతీయ భాషలను బోధిస్తున్నట్లు చెప్పిన యోగి
- ఇతర భాషలు నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న యోగి
- స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాష సూత్రంపై వివాదం రాజేస్తున్నారని విమర్శ

వివరాలు 7లో..



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి



**కావలి రూరల్ – పెన్ పవర్ ఏప్రిల్ 1**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సందర్భంగా కావలి రూరల్ మండల పరిధిలోని ఆనెమడుగు పంచాయతీలో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై.కొండయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

వైద్య అధికారులకు దిశా నిర్దేశం, అవసరమైన సదుపాయాలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశం.





**ఉదయగిరి పెన్ పవర్ –ఏప్రిల్ 01**

వింజమూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 4 గానీ ఐదో తేదీ గాని డయాలసిస్ సెంటర్ ను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నూతనంగా జనరేటర్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిడిఓ డాక్టర్ కార్తీక్ తో మాట్లాడుతూ మంత్రి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను చక్కగా చేయాలన్నారు. కొరతగా ఉన్న డాక్టర్లు సిబ్బందిని నియమించుకునేందుకు నివేదిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా అవసరమైన సదుపాయాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్థానిక నాయకులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాలీసెట్‌కు ఉచిత శిక్షణ

ప్రిన్సిపాల్ డా. సుశీల్ కుమార్ ప్రియ

**కావలి పెన్ పవర్ – ఏప్రిల్ 1**

పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు పాలీసెట్ –2025 కు ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుశీల్ కుమార్ ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ఏప్రిల్ 3వ తేదీ నుండి విశ్వోదయ గర్ల్స్ హైస్కూల్ మరియు రుద్రకోట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత మెటీరియల్ మరియు ఉచిత పరీక్షలు కూడా నిర్వహించబడతాయని అన్నారు. మరిన్ని వివరాలకు 9949022772, 9966797981 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



## జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో
# ల్యాంప్ లైట్నింగ్ కార్యక్రమం






**కావలి పెన్ పవర్– ఏప్రిల్ 1**

కావలి జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైట్నింగ్ సెర్మని అనే కార్యక్రమాన్ని శంకరం హాల్లో న నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ దొడ్ల విశాల్ అధ్యక్షతన జరిగినది. అనంతరం దొడ్ల విశాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వైద్య వృత్తిలో అంకితభవం, సహనం, ఓర్పు చాలా అవసరమని ప్రతి ధనుస్సు ప్రతి వైద్య సహాయకులు చాలా శాంతి స్వభావంతో రోగులకు సేవలు అందించినప్పుడే వారి యొక్క వృత్తికి సార్థకతని తెలిపారు. అలాగే ఎం. వి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి మదర్ తెరిసా అని ఫ్లోరెన్స్ నైటింగేల్ ని ఆదర్శంగా తీసుకొని వైద్య వృత్తిలో ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ జి. బ్యులా ఎస్తేర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువు పట్ల ఇష్టముతో కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి తను చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రత్యక్షతలు తీసుకురావచ్చని ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. అలాగే కావలి ఏరియా వైద్యశాల సూపర్నెంట్ గ్రేడ్ –2 జి.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ, నర్సింగ్ శాస్త్రాన్ని నైపుణ్యాలను మెళుకులను నేర్చుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఒకరి ప్రాణం కాపాడితే వాళ్లని హీరో అంటారని అలాగే వంద మంది ప్రాణాలు కాపాడితే వారిని నడుస్ అంటారని వివరించారు. అనంతరం విశ్వదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే రక్తదాన కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని దాని వలన రక్తం ఇచ్చిన వారికి కూడా ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని, రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ హార్ భారతి డిగ్రీ స్వయం ఉపాధి సంచారకులు ఆర్. మాల్యాద్రి, డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. ప్రసాద్ రెడ్డి నర్సింగ్ కళాశాల అధ్యాపక అధ్యాపకత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జి బి కే ఆర్ ఎస్ టి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విద్యుత్ షాక్ కు గురైన బాధితుడికి పరామర్శ, అండగా ఉంటానని భరోసా.



**ఉదయగిరి పెన్ పవర్– ఏప్రిల్ 1**

వింజమూరు పంచాయతీలోని జి బి కే ఆర్ ఎస్టి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతులు మీదుగా అందజేశారు. స్థానిక మండల అధికారులు నాయకులతో కలిసి కాలనీలోని వికలాంగులు వితంతువు డయాలసిస్ పేషంట్ల పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ సమస్య ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అదేవిధంగా ఆ కాలనీలో విద్యుత్ షాక్ కు గురైన బాధితుడిని పరామర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వైద్యం అందించాలని తెలియజేశారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో ఇచ్చిన 4000 పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే తల్లికి వందనం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ యుద్ధ ప్రాతిపదికన వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సారధ్యంలో యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు యాకసిరి భవాని, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, వసంతరావు ,దేగ మధు యాదవ్, తిరుపతి, ఆచారి, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బేడ బుడగ జంగాల నాయకులు



**కావలి పెన్ పవర్– ఏప్రిల్ 1.**

బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేరస్తామని ప్రకటన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానం హరి ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల నాయకులు బాణాసంచా పేల్చి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని శాలవాతో సత్కరించారు. బుడగ జంగాలకు అండగా నిలుస్తున్నందుకు కూటమి ప్రభుత్వాన్ని వారు అభినందించి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానం హరి ,బేడ బుడగ బుజంగాల నాయకుడు శివలింగం, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల నీటితోట్లకు భూమి పూజ చేసిన అధికారులు

**కొమరోలు మండలానికి 28 పశువుల నీటి తొట్లు మంజూరు -పశుసంవర్ధక శాఖ మంజూరు చేసిన పశువుల నీటి తొట్లు.**

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటితోట్ల నిర్మాణాలు.**

**పశువులు మేతకై అడవులకు రాకపోకలు సాగించే దారులలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలి.- మండల టిడిపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 1**

కొమరోలు మండలం సర్వే రెడ్డి పల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయ తలపెట్టిన పశువుల నీటితోట్టికి మంగళవారం కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి భూమి పూజ చేశారు. ఆ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కొమరోలు ఏపీవో మహాలక్ష్మి దేవి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో మస్తాన్వలి, టిడిపి నాయకులు సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఆ సందర్భంగా వారు నూతనంగా నిర్మించ తలపెట్టిన పశువులతొట్టికి భూమి పూజ చేశారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కొమరోలు మండలానికి పశుసంవర్ధక శాఖ ద్వారా 28 పశువుల నీటి తొట్లు మంజూరయ్యాయని, ఒక్కొక్క పశువు తొట్టి నిర్మాణానికి ప్రభుత్వం 33 వేల రూపాయలు మంజూరు చేస్తున్నదని తెలిపారు. తోట్ల నిర్మాణాలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ద్వారా అంచనాలు తయారుచేసి గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని అన్నారు . కావున గ్రామాలలోని పశుపోషకులు పశువుల నీటి తొట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ, పశువులు మేతకై అడవికి రాకపోకలు సాగించే మార్గాలలో పశువుల నీటితోట్లు ఏర్పాటు చేయగలిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. వేసవి కాలంలో పొలాల్లో అడవుల్లో నీరు లభించదని అందువలన పశువులు దాహార్తికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అందువల్ల పశుపోషకుల సౌకర్యార్థం పశువుల తొట్లను గ్రామాల వెలుపల అడవులు పొలాలకు పశువులు మేతకై వెళ్లే దారులలో ఏర్పాటుచేసి పశువులకు దాహార్తి తీర్చాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఈసీ కోటిరెడ్డి, టి ఏ లు శ్రీనివాసులు ,లక్ష్మిరెడ్డి, క్షేత్ర సహాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పశుపోషకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి**





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 1**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం అంకభూపాలపురం పంచాయతీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంకభూపాలపురం గ్రామ అభివృద్ధికి గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, తహశీల్దార్ హమీద్ , పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, బక్కమంతల మాల్యాద్రి, ప్రగడ మోహన్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు.

**5,514 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ.**

**కొమరోలు మండలానికి2,47,24,000 రూపాయలు కేటాయింపు.**

**గ్రామ సచివాలయాల సిబ్బంది మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి చేపట్టిన పెన్షన్ల పంపిణీ.**

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించిన ఎంపీడీవో మస్తాన్ వలి, ఈవో పి ఆర్ బ్రహ్మయ్య.**





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్1.**

కొమరోలు మండలంలో మంగళవారం చేపట్టిన సామాజిక పెన్షన్లు కార్యక్రమం సజావుగా సాగిందని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. ఏప్రిల్ మాసానికి కొమరోలు మండలంలోని 5,514 మంది పెన్షన్దారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం 2 కోట్ల 47 లక్షల 24వేల రూపాయలను కేటాయించిందని ఆయన తెలిపారు. సదరు మొత్తాన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శి వెల్ఫేర్ అసిస్టెంట్లు గత నెల 29వ తేదీన బ్యాంకుల ద్వారా డ్రా చేసి గ్రామ సచివాలయాల సిబ్బందికి పంపిణీ చేశారని ఆయన తెలిపారు .ఆ మేరకు గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ నెల 1వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేశారని ఆయన చెప్పారు .పెన్షన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని ,సర్వర్లు కూడా సక్రమంగా పనిచేశాయని ,దీనితో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సజావుగా సాగిందని ఆయన చెప్పారు . ప్రతి నెల కొమరోలు మండలంలో 97 నుంచి 98 శాతం వరకు పెన్షన్లు పంపిణీ జరుగుతున్నదని అదేవిధంగా ఏప్రిల్ మాసంలో కూడా సాయంత్రం నాలుగు గంటల వరకు 90% పూర్తయిందని ఇంకా సిబ్బంది పెన్షన్లు పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తున్నారని సాయంత్రం ఏడు గంటలకు 98% పూర్తి కాగలరని ఆయన తెలిపారు. కాగా, ఎంపీడీవో మస్తాన్ వలి, ఈ ఓ పి ఆర్ డి బ్రహ్మయ్య మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి మండలంలోని దద్దవాడ ,తాటిచెర్ల ,నల్లగుంట్ల, కొమరోలు తదితర గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాలలో పర్యటించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరగటం పట్ల అధికారులు , పెన్షన్దారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక పెన్షన్ల కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి జిల్లా స్థాయిలో మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్న గ్రామ సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవో మస్తాన్వలి ఈవోపీఆర్ బ్రహ్మయ్య అభినందించారు.

# రాజుపాలెం గ్రామంలో పల్లెనిద్ర చేసిన

# గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజు

**గ్రామస్తులతో మమేకమై ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్న పోలీసు అధికారులు.**

**శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి.**

**ఆన్లైన్ బెట్టింగ్ ,జూదాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ,అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని యువతకు హితవు.**

**పోలీసు అధికారులకు పల్లె నిద్రకు అవసరమైన ఏర్పాట్లు చేసి వారితోపాటు అర్ధరాత్రి వరకు మేల్కొన్న గ్రామస్తులు.**





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 1.**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమాల్లో భాగంగా మార్చి 31 సోమవారం రాత్రి గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య ,కొమరోలు ఎస్సై జె నాగరాజు తమ సిబ్బందితో కొమరోలు మండలం రాజుపాలెంలో పల్లె నిద్ర చేశారు. ఆ సందర్భంగా ఆ గ్రామస్తులు పోలీసు అధికారులకు స్వాగతం పలికి పల్లె నిద్రకు అవసరమైన ఏర్పాట్లు చేశారు . ఆ గ్రామ పెద్దలు ప్రజలు అర్ధరాత్రి వరకు పోలీసు అధికారులతో మాట్లాడుతూ గడిపారు. ఆ సందర్భంగా సిఐ రామకోటయ్య గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలందరూ ఐక్యంగా సంతోషంగా జీవించాలని, చిన్నచిన్న తగాదాలను పెద్దవిగా చేసుకుని అనవసరంగా కేసుల వరకు వెళ్ళవద్దని ,తద్వారా అన్ని విధాల నష్టపోగలరని ఆయన వారికి వివరించారు .గ్రామంలోని యువత కూడా ఆన్లైన్ బెట్టింగ్లకు, జూదాలకు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వారి ఉజ్వల భవిష్యత్తు వైపు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీస్ కేసులలో చిక్కుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాలకు, ఆర్మీ ఉద్యోగాలకు అనర్హులుగా మిగిలిపోతారని ,తద్వారా తమ పిల్లలకు పెట్టుకున్న ఆశలు నిరాశలై తల్లిదండ్రులు ఆర్థికంగా, మానసికంగా కృంగిపోతారని ఆయన హితవు పలికారు. అత్యాశకు పోయి ఆన్లైన్ బెట్టింగులు ,ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడ్డ విద్యార్థులు, యువకులు అప్పులపాలై, అప్పులను తీర్చే దారి లేక చివరకు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అనేకం చూస్తున్నామని ,అందువల్ల విద్యార్థులు యువకులు ఆన్లైన్ బెట్టింగ్లకు, ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని కోరారు. గ్రామంలో జరిగే చిన్నచిన్న తగాదాలను గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు .అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే సూక్తి ని అందరూ పాటించాలని ,అప్పుడే గ్రామ ప్రజలు ప్రశాంతంగా ,సుఖ సంతోషాలతో ,ఐకమత్యంగా జీవించగలరని ఆయన గ్రామస్తులకు హితబోధ చేశారు. గ్రామీణ ప్రజలందరూ కేసులకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా సుఖ సంతోషాలతో జీవించాలనే ఆశయంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రకాశం జిల్లాలో పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ,అందువల్ల ఎస్పీ ఆశయ సాధనకు ప్రజలందరూ తమ వంతుగా సహకరించాలని సిఐ రామకోటయ్య వివరించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగరాజు ,కొమరోలు ,గిద్దలూరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దరథం చరిత్ర మీకు తెలుసా...






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 1 :**

పట్టణంలోని కొమరవల్లిపాడులో వేంచేసియున్న శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ప్రాచీన కాలం నుంచి ప్రాముఖ్యత కలిగి ఉన్నది. 1712వ సంవత్సరంలో చిలకలూరిపేట జమీందారులైన రాజామానూరి వంశీకులు ఆలయాన్ని నిర్మించారు. పట్టణానికి పక్కనే ఉన్న పసుమర్రు గ్రామంలో ఒక ఇంట్లో కాకర పొద తవ్వుతుండగా స్వామివారి విగ్రహం దొరికినదని నానుడి. ఈ విగ్రహాన్ని యడ్లపాడు మండలంలోని చెంఘీజ్ఖాన్పేటలో ప్రతిష్టించేందుకు తీసుకువెళుతుండగా కొమరవల్లిపాడు చేరుకోగానే అక్కడ నుంచి స్వామివారు కదలలేదని ఆ రాత్రి కలలో జమీందార్కు కనిపించి ఇక్కడే ప్రతిష్టించమని కోరినట్లు ఆలయ చరిత్ర తెలుపుతున్నది. దీంతో స్వామివారి విగ్రహంతోపాటు జమీందారుల ఇలవేల్పు అయిన శ్రీఆంజనేయస్వామి విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. దీంతోపాటుగా స్వామివారికి పెద్దరథం నిర్మించారు. పెద్దరథం నిలిపేందుకు గడియారం స్థంబం సెంటర్లో 1918వ సంవత్సరంలో పెద్దరథశాల నిర్మించారు. అప్పటి నుంచి స్వామివారు ఒకచేత శంఖాన్ని, మరోచేత చక్రాన్ని ధరించి లక్ష్మీదేవి సమేతంగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ పాలక వర్గ సభ్యులైన గోరంట్ల బాపయ్య 1986లో గాలిగోపురం నిర్మించి కలశ ప్రతిష్ట గావించారు. పూర్వ ధ్వజస్తంభం శిథిలమవడంతో దాతల సహకారంతో 2010వ సంవత్సరంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట చేశారు. ప్రతిసంవత్సరం వైశాఖ మాసంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు, పౌర్ణమి రోజు పెద్దరథం తిరునాళ్ల నిర్వహిస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 1 :**

చిలకలూరిపేట : మండలం లోని గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం గ్రామాలలో మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్ గారు,గ్రామ పార్టీ నాయకులు పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయం 7 గంటల నుంచి, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, %ళీజిబీ% ఎన్నికల సమయంలో విడో పింఛన్లను మూడు నెలల డబ్బులు 12,000 రూపాయలను, సిబ్బంది తో కలసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ఒకప్పుడు రూ.200 ఉన్న పెన్షన్ ను రూ.2 వేలు చేసిన ఘనత బాబుగారిది. గత ఐదేళ్లలో ముక్కుతూ మూల్గుతూ ఒక్క వెయ్యి పెంచగలిగాడు కానీ ఒక్క సారిగా దాన్ని రూ.4 వేలు చేసి,దివ్యాంకుగల పింఛన్ కూడా రూ.3 వేల నుంచి రూ.6 వేలు చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే చెందుతుంది, ఇది పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి, సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు తీసుకొని వెళ్ళే విధంగా పని చేస్తుంది ఈ ప్రభుత్వం రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఓం శ్రీ పరాశక్తి తల్లి కోచింగ్ సెంటర్ ప్రారంభం

హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ ఎం. నరేష్ రెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 1**

చంద్రశేఖరపురం పట్టణంలో ప్రకాశం జిల్లా హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అడ్వైసర్ ముత్యాల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్ మరియు కాంపిటేటివ్ కోచింగ్ సెంటరు ను ప్రారంభోత్సవ కరపత్రాలను మార్కాపురం జవహర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ టి.వి. గణేష్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముత్యాల నరేష్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ, వ్యవసాయ కోర్సు ప్రవేశ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు చంద్రశేఖరపురం పట్టణంలోని బ్యాంకు సమీపంలో కోచింగ్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు ముఖ్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రస్తుతం పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు పామూరు పట్టణంలో నెల్లూరు రోడ్డు, రాజేష్ మెడికల్ షాప్ పక్క బజార్ నందు కోచింగ్ సెంటర్ బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు బ్యాంకు కోచింగ్ నిర్వహించుచున్నామని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలి

**కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామంలో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి సామాజిక పెన్షన్ అని పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 1.**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మంగళవారం తాటిచెర్ల గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఆ గ్రామంలో సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఏప్రిల్ మాసానికి సంబంధించిన సామాజిక పెన్షన్ల కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం సజావుగా సాగి ప్రశాంతంగా ముగిసింది.అందులో భాగంగా తాటిచెర్ల గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో సచివాలయ సిబ్బంది సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభించారు.కాగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గ్రామ సచివాలయ సిబ్బంది తోకలిసి సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఆదుకునేందుకు సామాజిక పెన్షన్ మంజూరు చేసి అందిస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజు నుంచి సామాజిక పెన్షన్లను పెంచి అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వృద్ధులు వికలాంగులకు 3,000 రూపాయలు చొప్పున పెన్షన్లు అందించేదని అయితే కూటమి ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు 4000 చొప్పున వికలాంగులకు 6వేలు, మంచాలకు పరిమితమై ఉన్న వికలాంగులకు నెలకు 15 వేల రూపాయలు చొప్పున పెంచి అందిస్తున్నారని అన్నారు .కావున సామాజిక పెన్షన్ దారులు ప్రభుత్వ పెన్షన్లను పొంది సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా కంచర్ల రామయ్య జన్మదిన వేడుకలు









**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 1:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య జన్మదిన వేడుకలు మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామయ్య కుటుంబ సభ్యులు, బాల్య స్నేహితులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు హాజరై ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథిగా హాజరైన బెజవాడ వెంకట రావు మాట్లాడుతూ, రామయ్య ఎలాంటి బాధ్యతను తీసుకున్నా, ఎల్లప్పుడూ నిబద్ధతతో ముందుకు సాగారు. జర్నలిజం రంగంలో 'ఈనాడు రామయ్య'గా గుర్తింపు పొందిన ఆయన, అనంతరం గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించి 'ప్రకాశం రామయ్య'గా ప్రజల గుండెల్లో నిలిచారు. ఇది ఆయన అంకితభావానికి అద్దం పడుతుంది," అని అభిప్రాయపడ్డారు.

కంచర్ల సుబ్బా రావు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే రామయ్య కృషి ప్రియులు. కళాశాల అభివృద్ధి కోసం ప్రతిరోజూ శ్రమించే వారు. విద్యార్థుల ప్రగతికి అన్నివిధాలా సహాయపడేవారు అని తెలిపారు.

డాక్టర్ అదిలా బాను మాట్లాడుతూ, రామయ్య నా భర్త డాక్టర్ ఇక్బాల్ సహాధ్యాయి. ఆయన వ్యక్తిత్వం చాలా నెచ్చెలి, విద్యార్థులకు నైతిక విలువలను బోధించే గొప్ప గురువు అని చెప్పారు.కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ, రామయ్య విద్యా రంగానికి చేసిన సేవలు అపారమైనవి. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచాయి అని అన్నారు.ఎంఎల్సీ, కుప్పం ఇన్ చార్జి, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నా రాజకీయ ప్రవేశానికి నాన్న ప్రేరణ. ఆయన ఎప్పుడూ సమాజానికి మంచి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగేవారు. ఆయన చూపిన మార్గంలో నేను నడవాలని ఆయన ఎల్లప్పుడూ ప్రోత్సహించేవారు అని తెలిపారు.కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ్ మాట్లాడుతూ నాన్న విద్యార్థుల పరిరక్షణ, వారి ప్లేస్‌మెంట్స్, అధ్యాపకుల సంక్షేమం పట్ల చూపిన శ్రద్ధ, ఈ కళాశాల అభివృద్ధికి మూలాధారంగా నిలిచింది అని అన్నారు.

ఈ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అతిథులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో వేద పండితుల ఆశీర్వచనాలతో మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించబడినది, కళాశాల వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.కళాశాల మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జి.వి. పున్నారావు డా. కంచర్ల రామయ్య జన్మదిన సందర్భంగా స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలకు బియ్యం బస్తాలు అందజేసి, విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. రామయ్య పట్ల తమ అభిమానాన్ని దాతృతతో చాటి చెప్పారు. అంతేకాక, అతిథులు రామయ్యకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, శాంతి, సమృద్ధితో జీవించాలంటూ కోరుకున్నారు.

# దివ్యాంగుల మధ్య డాక్టర్ కంచర్ల రామయ్య పుట్టినరోజు వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 1**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య పుట్టినరోజు వేడుకలు పట్టణంలో కోవూరు రోడ్డు నందు గల స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాల నందు మానసిక దివ్యాంగుల చేసుకున్నారు. దివ్యాంగులకు, కేకు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది 50 కేజీలు బియ్యాన్ని డాక్టర్ రామయ్య చేతులు మీదుగా పాఠశాల కరస్పాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామయ్య మాట్లాడుతూ తన పుట్టినరోజు దివ్యాంగుల మధ్య చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దివ్యాంగులు దేవుళ్ళతో సమానమని అట్టి దివ్యంగులకు తన పుట్టినరోజు సందర్భంగా తమ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది 50 కేజీల బియ్యాన్ని అందించడం మంచి సేవా కార్యక్రమం అని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, వారి సిబ్బంది డాక్టర్ కంచర్ల రామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ జి పున్నారావు, మెకానికల్ ల్యాబ్ హెల్పర్ పి.రామారావు, మ్యాథమెటిక్స్ హెచ్ ఓ డి జి ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గట్ల జన్మదిన వేడుకలు

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్01**

వైసీపీ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా దుశ్శాలువలు, పూల దండలతో గట్ల ను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్,మారారెడ్డి మాలకొండారెడ్డి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు,విద్యార్థి విభాగం అధ్యక్షులు కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, మంద మోహన్ రెడ్డి, శ్యామల మాల్యాద్రి రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, వై. దానియేలు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గట్ల విజయభాస్కర్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటర్మీడియట్ కోర్సు కొరకు కొమరోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి

*పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులకు పన కరపత్రాలు పంచి పెట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు.*

*కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యొక్క ప్రగతి, సౌకర్యాలు, సాగుతున్న విద్యా బోధన, లక్ష్యసాధన తదితర వాటితో ముద్రించిన కరపత్రాలు.*

*ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య , రవి నాయక్ తదితరులు విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ.*



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 1**

పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సు కొరకు కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ మంగళవారం ఆ కళాశాల అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య ,రవి నాయక్ పలువురు అధ్యాపకులు సిబ్బంది పదో తరగతి విద్యార్థులకు కరపత్రాలు పంచిపెట్టారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 1వ తేదీ మంగళవారం తో ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు అన్ని పరీక్ష ప్రశాంతంగా వ్రాసి సంతోషంగా పరీక్ష కేంద్రాల నుంచి బయటకు వచ్చారు .ఆ సందర్భంగా ప్రభుత్వ హైస్కూల్ కు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ కోర్సులలో చేరాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తూ అధ్యాపకులు కరపత్రాలు పంచిపెట్టారు. కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు మంచి విద్యాబోధన, అనుకూలమైన వసతి , అధునాతనమైన ల్యాబ్లు ,మధ్యాహ్న భోజన సౌకర్యం ,తాగునీటి సౌకర్యం ,తదితర కనీస సౌకర్యాలు అన్ని ఉన్నాయని , చదువులో వెనుకబడిన విద్యార్థుల కు ప్రత్యేక స్టడీ అవర్స్ వారం వారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని, తక్కువ ఫీజులతో అడ్మిషన్ జరుగుతుందని, ప్రభుత్వ స్కాలర్షిప్లు సౌకర్యం కూడా ఉన్నదని ,అంతేగాక గత ఐదేళ్లుగా కళాశాల మంచి ఉత్తీర్ణత శాతం సాధిస్తున్నదని ,అందువల్ల పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ కళాశాలలో చేరాలని వివరిస్తూ కరపత్రాలను ముద్రించారు. 10వ తరగతి పరీక్షలు ముగించుకొని ఇళ్లకు వెళుతున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద అధ్యాపకులు సిబ్బంది కరపత్రాలను పంచిపెట్టి ,తమ కళాశాలలో చేరాలని కోరారు.

# ప్రధాన ఉపాధ్యాయులు దాసరి గురుస్వామికి సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్1**

స్థానిక గిద్దలూరు పట్టణంలోని సెయింట్ పాల్స్ బి.ఎడ్ కాలేజీలో ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మే నెల 31వ తేదీన పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా ముందస్తుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి ప్రకాశం జిల్లా అధ్యక్షులు మండల శ్రీనివాసు లో ఆధ్వర్యంలో మంగళవారం రోజు పట్టణంలోని పలు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయులుగా డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా చీఫ్ సూపరెండెంట్ అధికారిగా తనదైన శైలిలో బాధ్యతలు నిర్వహిస్తారని ఆయానసేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులుగా అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఒక మోడల్ స్కూల్ గా తయారుచేసి అన్ని రంగాలలో ఆ పాఠశాల అభివృద్ధి కి తోడ్పడ్డారన్నారు . ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ నా 39 సంవత్సరాల సర్వీసు ఎంతో క్రమశిక్షణతో పనిచేసి వేలాది మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పానని, నా దగ్గర చదువుకున్న వారు డాక్టర్లుగా ఇంజనీర్లుగా వ్యాపారస్తులుగా వివిధ రకాల రంగాల్లో స్థిరపడ్డారని, నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ శ్రీరామచంద్రారెడ్డి శేషయ్య మహేశ్వర్ రెడ్డి జవహర్ సుభాషిని శామ్యూల్ సరస్వతి పులి వెంకటేశ్వర్లు శ్రీనివాసులు పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని గురుస్వామిని అభినందించారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పొగాకు బోర్డు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు మంగళవారం నాడు ఆయన స్థానిక పొగాకు బోర్డును సందర్శించి, పొగాకు వేలం కార్యక్రమాన్ని పరిశీలించడంతోపాటు పొగాకు రైతులతో మాట్లాడారు అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం ధరలు రైతులకు ఆశాజనకంగా లేవని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు ప్రథమ గ్రేడ్ పొగాకు క్వింటా 30 వేలకు తగ్గకుండా ధర పలికే విధంగా చూడాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ ఏడాది పొగాకు రైతులకు పొగాకు పండించేందుకు ఖర్చులు ఎక్కువయ్యాయన్నారు అందువల్ల పొగాకు రైతుల సంక్షేమం కోసం పొగాకు బోర్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ ఆసక్తులు చూపించాలని, వారికి గిట్టుబాటు ధరలు లభించే విధంగా చూడాలని చంద్రశేఖర్ కోరారు.

# రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ను కలసిన నరసింహారావు



**పొదిలి , పెన్ పవర్, ఏప్రిల్ 1**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పి నరసింహారావు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జరిగిన డాక్టర్ గీత ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ను నరసింహారావు కలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ ఆప్యాయంగా మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్








**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 1**

స్థానిక మండలంలోని దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మరియు తదితరులు వస్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో సభా వేదిక వద్ద బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని,హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ముందుగా పిసిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సందర్శించి, స్టేషన్ స్థితిగతులు, స్టేషన్ ఆవరణాన్ని,గదులను, మహిళా సహాయక కేంద్రం మరియు పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై



అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఆయన వెంట ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య, కనిగిరి ఎస్సై శ్రీరామ్ మరియు సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

***మార్చి 17వ తేదీ నుంచి ప్రారంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షలు.***

***ఏప్రిల్ 1వ తేదీ జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షతో ముగిసిన పరీక్షలు.***

***కొమరోలు పట్టణంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.***

***పరీక్షలు రాసిన 450 మంది పదవ తరగతి విద్యార్థులు.***

***పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజవుగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మండల విద్యాశాఖ అధికారి 2 బుర్ర వెంకటరత్నం పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులు, పోలీసులు.***





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 1**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 1వ తేదీతో ప్రశాంతంగా ముగిశాయి .మార్చి 17వ తేదీ నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కొమరోలు మండలంలోని కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు, అల్లి నగరంలోని మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్, రాజుపాలెంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ,రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ ,నరేష్ రెడ్డి హై స్కూల్ ,సర్వైట్ హైస్కూల్, గోపానిపల్లిలోని ఏబీఎం హై స్కూల్ల లో చదువుతున్న 450 మంది పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు కొమరోలు పట్టణంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 175 మంది విద్యార్థులను, సర్వేట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి 175 మంది విద్యార్థులను నరేష్ రెడ్డి హై స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి వంద మంది విద్యార్థులను కేటాయించారు. అయితే కొమరోలు ప్రభుత్వ హైస్కూలు నరేష్ రెడ్డి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు ప్రతిపరీక్షకు ఒక్కొక్క విద్యార్థి చొప్పున గైర్హాజరయ్యారు. ఈనెల 17వ తేదీ తెలుగు పరీక్షతో ప్రారంభమైన టెన్త్ పరీక్షలు ఏప్రిల్ 1వ తేదీన జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పలుమార్లు కొమరోలు లోని మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేశారు ఆ సందర్భంగా పరీక్షల నిర్వహణ పట్ల వారు సంతృప్తి చేశారు. కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం అన్ని పరీక్షలను పర్యవేక్షించి పరీక్ష కేంద్రాల నిర్వహకులకు ఒక సూచనలు సలహాలు ఇచ్చారు .పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజవుగా ముగియడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాల వెలుపల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఉండే విధంగా కొమరోలు ఎస్సై జె నాగరాజు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించగా, గిద్దలూరు రూరల్ సీఐ జి రామకోటయ్య పలుమార్లు కొమరోలు లోని పరీక్ష కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల లోపల విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అనుకూలమైన గదులను ,బెంచీలను ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ చివరి పరీక్ష రాసిన విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆనందాన్ని పంచుకుంటూ పరీక్ష కేంద్రాల నుంచి బయటికి వచ్చారు.

# మండలంలో 90% పింఛన్ ల పంపిణీ





**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 1**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి పాల్గొన్నారని ఎంపీడీఓ బి సుజాత తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 90 శాతం పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. మండలంలో 6071 మందికి వివిధ రకాల వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళా, వికలాంగుల పెన్షన్ లలో 5464 పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగింది అని, సాయంత్రము కూడా పోలం పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేసి 97% పూర్తి చేయమని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు మండలంలోని పొన్నలూరు పైరెడ్డిపాలేం, రాజోలుపాడు కె అగ్రహారం కోటపాడు భోగణంపాడు రావులకొల్లు గ్రామాలలో పర్యటించి సచివాలయాలను పర్యవేక్షించడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ డా పి సుజాత, కార్యదర్సులు సచివాలయం సిబ్బంది ఆయా గ్రామాల నాయకులు గ్రామల సర్పంచ్లు , ఎంపిటిసి , నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 1**

పొదిలిలో మంగళవారం నాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చురుగ్గా జరిగింది తెల్లవారుజామునుండే సచివాలయాలకు చెందిన సిబ్బంది పెన్షన్ దారుల ఇళ్ల వద్దకు వెళ్లి, పెన్షన్ నగదును అందజేశారు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సహకరించారు అలాగే మండలంలోని కుంచేపల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ పాల్గొని, పెన్షన్దారులకు నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తో పాటు, సచివాలయాలకు చెందిన సిబ్బంది, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎడిటర్ వ్యూ

# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

**పెన్ పవర్ డెస్క్:**నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- 2 పేజి తరువాయి

ఆశ్రమం రూపురేఖలు మారిపోతాయని, ఆశ్రమ విశిష్టత దెబ్బతింటుందని తుషార్ గాంధీ ఆరోపించారు. అయితే, కోర్టు ఆయన వాదనలను తోసిపుచ్చింది. తుషార్ గాంధీ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... పిటిషనర్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రాజెక్టును నిలిపివేయడానికి తగిన కారణాలు లేవని అభిప్రాయపడింది. "ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి సహేతుకత కనిపించడం లేదు" అని పేర్కొంది.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గుజరాత్ హైకోర్టు గతంలో సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ తుషార్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

"మీరు మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టకూడదు. మనం ముందుకు సాగుతున్నాము, దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి విషయాలను వేరే కోణంలో చూడాలి" అని కోర్టు తుషార్ గాంధీకి సూచించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తాము ఈ నిర్ణయానికి వచ్చామని, ఇందులో అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని కోర్టు స్పష్టం చేసింది.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

- 2 పేజి తరువాయి

కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు**

ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించింది. వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైర్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై కూటమి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ తర్వాత నివేదికను ఏసీబీకి పంపించింది. ప్రాథమిక సాక్ష్యాధారాలతో సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

# గుజరాత్ లో విషాదం... బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

- 2 పేజి తరువాయి

పూర్తిగా ధ్వంసమైంది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

"దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు... డాక్టర్ల తీరుపై ఏపీ వైద్య మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- 2 పేజి తరువాయి

మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని అన్నారు. అవసరం లేకపోయినా స్కానింగ్ లు, ఎక్స్ రేలు రాస్తున్నారని విమర్శించారు. సాధారణ ప్రసవాలు చేయకుండా సిజేరియన్ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా అలాగే ఉన్నారని... ఎక్కువ టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారనే అపోహలో ఉంటున్నారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య మంత్రి చెప్పారు. రోగులను వైద్యులు

చిరునవ్వుతో పలకరించాలని అన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ... తీవ్ర ఉత్కంఠ!

**పెన్ పవర్ డెస్క్:**ఇప్పటికే పలు మున్సిపాలిటీలు వైసీపీ చేజారాయి. తాజాగా నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ అంశం పొలిటికల్ హీట్ పెంచుతోంది. నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి జనసేన, వైసీపీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నిడదవోలులోని మొత్తం 28 వార్డులకు గాను 27 చోట్ల వైసీపీ గెలుపొందింది. ఒక చోట టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా ఏడుగురు కౌన్సిలర్లు జనసేనలో చేరారు. తాగాజా మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా జనసేనతో కలిశారు.

దీంతో, టీడీపీతో కలిసి జనసేన బలం 12కు పెరిగింది. వైసీపీ బలం 16కు తగ్గింది. జనసేనకు 12 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నిడదవోలు ఎమ్మెల్యే, ఏపీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ పదవికి జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# పోలీసు విచారణకు కాకాణి డుమ్మా...

- 2 పేజి తరువాయి

రెండుసార్లు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారంనాడు నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలంటూ ఆదివారం ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. నిన్న విచారణకు హాజరు కాకపోవడంతో మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈరోజు విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన రెండు సార్లు కాకాణి పోలీసులకు కనిపించకపోవడం గమనార్హం.

మరోవైపు ఈరోజు విచారణకు కూడా కాకాణి డుమ్మా కొట్టారు. అయితే, విచారణాధికారులకు సమాచారం పంపించారు. రేపు నెల్లూరులో కుటుంబ శుభకార్యం ఉందని... ఆ కార్యక్రమంలో పాల్గొంటానని కాకాణి తెలిపారు. ఎల్లుండి (గురువారం) నుంచి తాను అందుబాటులో ఉంటానని పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో, కాకాణికి మరోసారి నోటీసులు అందించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం

**పెన్ పవర్ డెస్క్:**ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ తదితర భాషలను బోధిస్తున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని పాఠశాలల్లో దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలను బోధిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను బోధిస్తే కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పిస్తూ, స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా సూత్రంపై వివాదం రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు.యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో తమిళంలో పాఠాలు చెప్పడానికి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయగలదా? అని ప్రశ్నించారు. అలాగే, తమిళ భాషను నేర్చుకోవడానికి ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

- 2 పేజి తరువాయి

ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు.

వల్లభనేని వంశీ అటు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన బెదిరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు.

## ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు... సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- 2 పేజి తరువాయి

రక్షణ రద్దు అవుతుందని హెచ్చరించింది. తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ... డాక్టర్ ప్రభావతి విచారణకు ఎలా సహకరించడం లేదో సాక్ష్యాలతో సహా కోర్టు ముందు ఉంచారు. ఈ క్రమంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ కె.విశ్వనాథమ్ ల ధర్మాసనం పద్మావతికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆర్ఆర్ఆర్ కస్టోడియల్ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పద్మావతి పిటిషన్ ను దాఖలు చేశారు. అయితే ఆమె విన్నపాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో, ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆమెకు సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ... విచారణకు హాజరుకావాలని సూచించింది. అయితే ఆమె విచారణకు హాజరుకావడం లేదని... ఆమెకు గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణను తొలగించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు విచారణకు తప్పకుండా హాజరుకావాలని ఆదేశించింది. విచారణకు హాజరుకాకపోతే మధ్యంతర రక్షణను తొలగిస్తామని హెచ్చరించింది.

## చంద్రబాబు, నితీశ కుమార్‌కు రాజాసింగ్ విజ్ఞప్తి

- 2 పేజి తరువాయి

వక్ఫ్ బోర్డుకు భూములు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్రం తెచ్చిన బిల్లు ద్వారా ఆపవచ్చని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

**ముఖ్యమంత్రికి రాజాసింగ్ లేఖ**

శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్రకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. ఈ నెల 6వ తేదీన ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు ఈ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

2010 నుంచి తన ఆధ్వర్యంలో శోభాయాత్ర జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పదిహేనేళ్లలో ఏ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని గుర్తు చేశారు. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది రామభక్తులు భక్తితో పాల్గొంటుంటారని, క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ శోభా యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

**పెన్ పవర్ డెస్క్:**ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా.

సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది.

హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

# సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా.. స్టోయినిస్, టిమ్ డేవిడ్‌లకు షాక్!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా 2025-26 మెన్స్ కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించింది. మంగళవారం (ఏప్రిల్ 1) 23 మంది ఆటగాళ్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఇటీవలే భారత్ పై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చోటు దక్కించుకున్న యువ ఆటగాడు సామ్ కాన్స్టాస్, ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ తొలిసారి కాంట్రాక్ట్‌ను పొందారు. ఇటీవల అనుమానిత బౌలింగ్ యాక్షన్ ఆరోపణలు ఎదుర్కొన్న లెఫ్టర్మ్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్ కూడా శ్రీలంక గడ్డపై టెస్ట్ సిరీస్ విజయంలో అద్భుత ప్రదర్శన కారణంగా ఈ కాంట్రాక్ట్‌లో స్థానం సంపాదించాడు.

ఆస్ట్రేలియా తరపున సుదీర్ఘంగా ఆడుతున్న ఆల్ రౌండర్లు సీన్ అబాట్, ఆరోన్ హార్డీ.. యువ ఆఫ్ స్పిన్నర్ టాడ్ మర్ఫీ పేర్లు లేకపోవడం గమనార్హం. వీరితో పాటు బెన్ ద్వార్షుయిస్, స్పెన్సర్ జాన్సన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, తన్వీర్ సంఘ కూడా కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కించుకోలేదు. వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్, టీ20 జట్టులో రెగ్యులర్ ప్లేయర్ టిమ్ డేవిడ్ కాంట్రాక్ట్ పొందలేదు. కాంట్రాక్ట్ లేని ఆటగాళ్లు రాబోయే 12 నెలల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే జాబితాలో చోటు పొందవచ్చు.

**ఆస్ట్రేలియా క్రికెటర్ల సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా:**

పాట్ కమ్మిన్స్,స్టీవెన్ స్మిత్,జోష్ హాజిల్‌వుడ్,మిచెల్ స్టార్క్,ట్రావిస్ హెడ్,గ్లెన్ మాక్స్వెల్,ఉస్మాన్ ఖవాజా,జోష్ ఇంగ్లిస్,మార్నస్ లాబుస్చాగ్నే,నాథన్ లియాన్,మిచెల్ మార్ష్,ఝే రిచర్డ్సన్,లాన్స్ మోరిస్,మాట్ షార్ట్,బ్యూ వెబ్‌స్టర్,స్కాట్ బోలాండ్,జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ,నాథన్ ఎల్లిస్,కామెరాన్ గ్రీన్,సామ్ కాన్స్టాస్,మాథ్యూ కుహ్నెమాన్,ఆడమ్ జంపా


# మెగా ఆక్షన్ కోల్‌కతా విన్నింగ్ కాంబినేషన్‌ను చెడగొట్టింది: కేకేఆర్ పవర్ హిట్టర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతుంది. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు మ్యాచ్ లో ఓడిపోయింది. ఓడిన రెండు మ్యాచ్ లు కూడా భారీ పరాజయాలే కావడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. ముఖ్యంగా సోమవారం (మార్చి 31) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఘోరమైన ఓటమిని మూట గట్టుకుంది. 116 పరుగులకే కుప్పకూలింది. జట్టులో చివరి వరకు హిట్టర్లు ఉన్నప్పటికీ ఒక్కరు కూడా బాధ్యతగా ఆడలేదు. ప్రతి ఒక్కరూ చెత్త షాట్ ఆడుతూ వికెట్లను సమర్పించుకున్నారు. కోల్‌కతా ప్రదర్శనపై ఆ జట్టు ఆల్ రౌండర్ రమణ్‌దీప్ సింగ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. " జట్టు ఇన్నింగ్స్ ను ఆరంభించాలని ఉంది. జట్టు నన్ను ఏ స్థానంలో బ్యాటింగ్ చేయమన్నా దానికి సిద్ధం. మెగా వేలం ఖచ్చితంగా నిరాశపరిచేది. మీకు కాంబినేషన్ సెట్ అయ్యాక ప్రతి మూడు సంవత్సరాలకు మీరు జట్టును మార్చాలి. ఈ సందర్భాల్లో జట్టు త్వరగా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేయడం కష్టంతో కూడుకున్నది. ప్రస్తుతం మేము మా విన్నింగ్ కాంబినేషన్ సెట్ చేసుకొని విజయాన్ని సాధించే పనిలో ఉన్నాము. అని రమణ్ దీప్ మ్యాచ్ తర్వాత అన్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు రమణ్ దీప్ సింగ్ ను రూ. 4 కోట్ల రూపాయలకు ఆ జట్టు రిటైన్ చేసుకుంది. లోయర్ ఆర్డర్ లో ఇన్నింగ్స్ ఫినిష్ చేసే బాధ్యతను తీసుకున్నాడు. రెండు మ్యాచ్ ల్లో ఈ కేకేఆర్ ఆల్ రౌండర్ 28 పరుగులు చేశాడు. బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్ లో 8 వ స్థానంలో.. ముంబై తో సోమవారం (మార్చి 31) జరిగిన మ్యాచ్ లో 9 వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఈ మ్యాచ్ లో 12 బంతుల్లోనే 22 పరుగులు చేసి చివరి వికెట్ రూపంలో వెనుదిరిగాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే అరంగేట్రం పేసర్ అశ్వనీ కుమార్ (4/24) అద్భుత బౌలింగ్‌తో విజృంభించడంతో ఐపీఎల్18లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు బోణీ చేసింది. వాంఖడే స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను చిత్తుగా ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ ని 16.2 ఓవర్లలో కేవలం 116 పరుగులకే అయింది. లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి గెలిచింది.

# బిగ్ బాష్ లీగులో కోహ్లీ.. విరాట్ ఫ్యాన్స్‌కు ఊహించని షాకిచ్చిన సిడ్నీ సిక్సర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ విషయం వైరల్ అవుతోంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్ ఆడబోతున్నాడని. బిగ్ బాష్ లీగ్? ప్రముఖ ఫ్రాంఛైజ్ అయిన సిడ్నీ సిక్సర్ ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. "వెల్ కమ్ టూ కింగ్ కోహ్లీ..! విరాట్ వచ్చే రెండు సీజన్లు సిడ్నీ సిక్సర్ తరుపున ఆడబోతున్నాడు" అని ట్వీట్ చేసింది.

ఈ ఒక్క పోస్ట్ విరాట్ అభిమానులను గందరగోళానికి గురి చేసింది. ఎందుకంటే.. బీసీసీఐ నిబంధనల ప్రకారం భారత ఆటగాళ్లు రిటైర్ అయ్యే వరకు బీబీఎల్ వంటి విదేశీ లీగ్‌లలో ఆడటానికి అనుమతి లేదు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పి.. వన్డే, టెస్టులు ఆడుతున్నాడు. అలాంటప్పుడు కోహ్లీ బిగ్ బాష్ లీగులో ఎలా ఆడతాడు..? కోహ్లీ వన్డే, టెస్టులకు కూడా వీడ్కోలు పలకబోతున్నాడా..? అని సిడ్నీ సిక్సర్స్ ట్వీట్?తో అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అసలు ఇదేంటని ఏం అర్థం కాకా కోహ్లీ ఫ్యాన్స్ బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలో చావు కబురు చల్లగా చెప్పినట్లు.. సిడ్నీ సిక్సర్స్ మరో ట్వీట్ చేసింది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ బిగ్ బాష్ లీగ్ ఆడట్లేదని.. అభిమానులను ఏప్రిల్ ఫూల్ చేయడానికే అలా పోస్ట్ చేశామని చెప్పింది. ఇది చూసిన విరాట్ ఫ్యాన్స్ మొదట సిడ్నీ సిక్సర్?పై కోపం వ్యక్తం చేసినా.. చివరకు మాత్రం ఇది మాములు ఏప్రిల్ ఫూల్ కాదంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలి మ్యాచ్?లో డిఫెండింగ్ చాంపియన్ కోల్?కతా నైట్ రైడర్స్?పై హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ.. చెన్నై సూపర్ కింగ్స్?పై 31 పరుగులు చేసి ఆకట్టుకుంటున్నాడు. ఐపీఎల్ తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లాండ్?తో 5 మ్యాచ్?ల టెస్ట్ సిరీస్?లో తలపడాల్సి ఉంది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. వన్డేల్లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అయితే టెస్టుల్లో మాత్రం కొంత ఫామ్ లేమి సమస్యతో తడబడుతున్నాడు.

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..!



షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది. జాక్ సినిమా హిట్ పడితే అమ్మడి కెరీర్ కు కాస్త బూస్టింగ్ వస్తుంది. ఐతే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో హంగామా చేస్తుంది వైష్ణవి చైతన్య. సో అందుకే ఆమె ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. అంతేకాదు తన టీం కూడా వైష్ణవిని సోషల్ మీడియాలో బాగా బూస్ట్ చేస్తుంది. తప్పకుండా వైష్ణవికి ఇదంతా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. జాక్ సినిమా రిజల్ట్ ఏదైనా సరే వైష్ణవి తన ఫోటో షూట్స్ తో ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అందుకే ఆమె ఇలా ఫోటోస్ షేర్ చేయగానే అలా వైరల్ అవుతున్నాయి. తెలుగు అమ్మాయికి ఇక్కడ మంచి అవకాశాలు వస్తే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. అందుకే వారిలో కాన్ఫిడెన్స్ నింపేందుకు వైష్ణవి తన కెరీర్ బిల్డ్ చేసుకుంటుంది.





ముక్తి మోహన్ లుక్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com